www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 18 ఫిబ్రవరి 2024
5
కాకినాడ





## 20న ఆన్‌లైన్‌లో ఉపన్యాస పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్‌లో ప్రసంగించే అవకాశం కోసం ఈ నెల 20న ఆన్‌లైన్‌లో ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి దూలం కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలోని 18 -25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఈ పోటీలలో పాల్గొన వచ్చున్నారు. ఈ పోటీలు ఎంగేజ్ అండ్ ఎంపవర్ ఫర్ నేషన్స్ ట్రాన్సఫర్మేషన్ అనే అంశాలపై ఈ ఉపన్యాస పోటీలు ఉంటాయన్నారు. జిల్లాలో గెలుపొందిన విజేత రాష్ట్ర స్థాయి, దేశ స్థాయిలలో పోటీలు ఉంటాయన్నారు. దేశ స్థాయిలో గెలిచిన విజేతలకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. కావున జిల్లాలోని యువత సద్వినియోగించు కోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8884763735 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మెట్టలో పట్టం ఎవరికో.?

- వైసిపిలో కొనసాగుతున్న గ్రూపుల పోరు
- టిడిపి-జనసేన మధ్య కుదరని పొత్తు
- నేనంటే నేనంటున్న నేతలు
- జగ్గంపేటలో రసవత్తర రాజకీయం



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, జగ్గంపేట

జిల్లాలోని మెట్ట ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. ఇక్కడ రెండు ప్రధాన పార్టీల్లోనూ గ్రూపుల పోరు కొనసాగుతుండగా వచ్చే ఎన్నికల్లో ఎవరిని విజయం వరిస్తుందో అనే చర్చ జోరుగా సాగుతోంది.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతంగాను, రాజకీయ దురంధరుల కోటగాను పేరున్న జగ్గంపేట నియోజకవర్గంలో రాజకీయం ఉత్కంఠను రేపుతోంది. ఆది నుంచి ఇక్కడ రెండు, మూడు కుటుంబాల మధ్యే రాజకీయ పోరు కొనసాగుతోంది. పంతం, తోట, జ్యోతుల కుటుంబాల నడుమ రాజకీయం నడుస్తోంది. ఈ కుటుంబాలకు ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని పార్టీల నాయకులతో కుటుంబ బంధుత్వాలున్నాయి. ప్రధాన పార్టీలు ఆయా కుటుంబాలను కాదని ఇక్కడ మరొకరికి టిక్కెట్ ఇచ్చిన సందర్భాలు లేవు.

**వైసిపిలో వర్గపోరు షురూ**

వైసిపి నుంచి జ్యోతుల చంటిబాబు ప్రస్తుతం ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఎన్నికల్లో సమీప బంధువైన సీనియర్ నేత జ్యోతుల నెహ్రూపై పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం చంటి బాబుకి కాదని వైసిపి అధిష్టానం మాజీ మంత్రి, సీనియర్ నేత తోట నరసింహంకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. రాబోయే ఎన్నికల్లో టిక్కెట్ కేటాయింపు చేకపోవడంతో అలిగిన ప్రస్తుత ఎంఎల్ఎ చంటిబాబు పార్టీకి దూరంగా ఉంటున్నారు. జనసేన వైపు అడుగులు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచార నేపథ్యంలోనే ఆయన ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఇదే తరుణంలో తోట నరసింహంను ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించక ముందే ఆయన కుటుంబం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చింది. అయితే తోటకు కొంత వర్గం ఉన్నప్పటికీ చంటిబాబు వర్గం మాత్రం నరసింహంకు సపోర్ట్ చేసే అవకాశం కన్పించడం లేదు. దీంతో రెండు వర్గాల మధ్య వచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. నేపథ్యంలోనే నరసింహంకు ఇంటి పోరు తప్పే పరిస్థితులు తప్పేలా లేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంటిబాబు సంపూర్ణంగా సహకరిస్తేనే నరసింహంకు విజయావకాశాలు దగ్గరవుతాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం చంటిబాబును బుజ్జగించి నరసింహంకు సహకరించేలా చేస్తేనే అధికార పార్టీకి గెలుపు అవకాశాలు ఉంటాయనే భావన పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతోంది.

**పొత్తులో సహకారం ఉంటుందా..?**

మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్న జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో ప్రతి పక్ష పార్టీ నేతగా మంచి పట్టు సాధించారు. నియోజకవర్గంలో నెహ్రూ ఏదో ఒక కార్యక్రమాన్ని కొనసాగిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే సీనియర్ నేతగా ఉన్న తనకే టిక్కెట్టు దక్కుతుందని, రాబోయే రోజుల్లో కచ్చితంగా గెలుస్తానని ధీమాతో ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు తనను కాదని పొత్తులో భాగంగా టికెట్ జనసేనకే ఇచ్చే ఛాన్స్ లేదని చెబుతున్నారు. మరోవైపు జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర, నెహ్రూ మధ్య విభేదాలు ఇటీవల తారాస్థాయికి చేరుకున్నాయి. రెండు వర్గాల మధ్య వివాదాలు బహిరంగంగానే బయటపడ్డాయి. సూర్యచంద్ర గత ఏడాదికాలంగా తన భార్యతో కలిసి ప్రతి రోజు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ముఖ్యంగా పంపిణీ, పార్టీ గుర్తును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. పొత్తులో జగ్గంపేట టిక్కెట్టును జనసేనకే కేటాయిస్తారనే ప్రచారాన్ని సాగి స్తున్నారు. ఒకవేళ తనను కాదని టిక్కెట్టు నెహ్రూకు ఇస్తే స్వతంత్య్ర అభ్యర్థిగా రంగంలో ఉంటాననే సంకేతాలను పరోక్షంగా విన్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకవేళ సూర్యచంద్ర గనుక పోటీలో ఉంటే భారీగా ఓట్లను చీల్చే అవకాశం కనిపిస్తోంది. ఇలా ఇటు తోట నరసింహంకు, అటు జ్యోతుల నెహ్రూకు అసమ్మతి పోరు తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో జగ్గంపేట ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఆసక్తికరంగా మారింది.



ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న జెఎసి నాయకులు

## ఉద్యోగ, ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపులో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెఎసి అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారం నిమిత్తం వివిధ రూపాల్లో ప్రభుత్వానికి తెలిపేలా ఆందోళనలు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులకు రావలసిన ఎస్ఎల్, జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, 12వ పిఆర్‌సి ఆలస్యం అవుతున్నందున 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగుల డిమాండ్లపై ఎటువంటి స్పందన లేనందున, ఈ నెల 20న మహాధర్నా, ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నలుమూలల నుంచి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు పేపకాయల వెంకటకృష్ణ, మునికేషులు, అధ్యక్షుడు పాము శ్రీనివాస్, అర్‌వి.రమేష్, మోర్త శ్రీనివాస్, బి. మహేష్, కె.నగేష్, గోవిందరాజులు, తానీషా, గిరిధర్ పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాగేశ్వరరావు

ప్రజలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. ఎంఎల్ఎ కురసాల కన్నబాబు స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు పాలనలో రైతులను నమ్మించి మోసం పేర్కొన్నారు. వరదల సమయంలో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను అవహేళన చేశారని ధ్వజమెత్తారు. నేటి ప్రభుత్వ పాలనలో దళారుల ప్రమేయం లేకుండా రైతుల నుంచి ఆర్‌బికెల ద్వారా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ విధానం ద్వారా రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కుతుందని తెలిపారు. చంద్రబాబు బిసిలను పట్టించుకోకుండా ఏకపక్ష ధోరణితో పాలన చేస్తే ప్రస్తుత సిఎం జగన్ బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జడ్‌పిటిసిలు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు, ఎంపిపిలు గోపిశెట్టి పద్మజ, పెంకే శ్రీలక్ష్మీ, మాల కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌ల భారంతో అంగన్‌వాడీలపై ఒత్తిడి

ప్రజాశక్తి - కాకినాడ

యాప్‌ల భారంతో అంగన్‌వాడీలు ఒత్తిడికి లోనౌతున్నారని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం చేసిన 42 రోజుల సమ్మె కాలంలో యాప్‌ల ద్వారా చేయాల్సిన పనులన్నింటినీ ఒకే యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని, అయితే నేడు గర్భవతి, బాలింతలకు ముఖచిత్రం యాప్ పెట్టి కేంద్రాలకు వారిని రప్పించి పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కేంద్రం యాప్ పోషణ ట్రాకర్, రాష్ట్రం యాప్ వైఎస్ఆర్ యాప్ రెండు యాప్‌లలో గర్భవతులు, బాలింతలు, 0 నుంచి 5 సంవత్సరాలు లోపు పిల్లలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు వారికి స్టాకు వివరాలు అందించి, నమోదు చేయడం, పిల్లలకు బరువులు, ఎత్తులు తూచి ఫోటోతో సహా అప్లోడ్ చేయడం, గృహ సందర్శనలు చేసి యాప్‌లో చేయడం, సామాజిక వేడుక తదితర పనులు చేస్తున్నా మన్నారు. అధికారులు ఉదయం 8 నుంచి సాయం త్రం 8 గంటల వరకు ఏదొక వాయిస్ మెసెజ్‌లు పెడుతూ ప్రతిరోజు ఆన్‌లైన్ వర్క్స్ పేరుతో పనిభారాన్ని మోపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆన్‌లైన్ పని భారం తగ్గించాలని కోరారు.

## గ్రూప్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - పిఠాపురం



స్టడీ మెటీరియల్‌ను అందుకుంటున్న విద్యార్థులు

గ్రూప్ 1, 2 పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు సత్యం స్టడీ సర్కిల్ రూపొందించిన పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత గ్రంథాలయాధికారి మాడభూషి సంజశ్రీ, సూర్యరాయ, విద్యానంద గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావులచేతుల స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు అందచేశారు. రూ.30 వేల విలువ చేసే పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందించడం జరిగిందని శాఖా గ్రంథాలయ అధికారి రేపాక వెంకటరాము తెలిపారు.

## ఎస్‌బిఐ మేనేజర్‌పై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - శంఖవరం



బ్యాంకు మేనేజర్‌ను నిలదీస్తున్న మహిళలు

స్థానిక ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్ డ్వాక్రా మహిళల పట్ల దురుసుగా వ్యవహరిం చడంపై ఎంపిపి పర్వత రాజబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని గొంది, రాజ వరం గ్రామాలకు చెందిన పలు గ్రూపులకు చెందిన డ్వాక్రా మహిళలు రుణం కోసం బ్యాం కుకు వచ్చారు. డాక్యుమెంట్లను మేనేజర్‌కు సమ ర్పించినా రుణం ఇచ్చేందుకు ఆయన నిరాకరిం చారు. దీంతో డ్వాక్రా మహిళలు ఎంపిపిని ఆశ్రయించారు. దీంతో ఆయన ఎపిఎం, బ్యాంకు మేనేజర్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. సాంకే తిక కారణాల రీత్యా ఆలస్యమైందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే డ్వాక్రా మహిళలు బ్యాంకు మేనేజర్‌ను కలవగా బ్యాంకు రుణాలు రాజకీయ నాయకులు ఇస్తారా? అంటూ మహిళలు ఇచ్చిన డాక్యుమెంట్లను వారి ముఖాలపై విసిరికొట్టారు. దీంతో జరిగిన అవమానాన్ని మహిళలు ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన బ్యాంకు వద్ద కు చేరుకుని మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బకాయిలు తీర్చేసినా ఎందుకు రుణాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సిబ్బంది కొరత, పని ఒత్తిడి కారణంగా రుణాల మంజూరులో ఆలస్యం అయ్యిందని, త్వరలోనే రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఎంపిపితో పాటు, మహిళలు శాంతించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి వెంట పడాల సతీష్, అడపా దొంగబాబు, రేలంగి సూర్యనారాయణ, బైరా రాంబాబు, కమ్మిలి సత్తిబాబు పాల్గొన్నారు.

## బకాయిల విడుదల కోసం ఆందోళన

ప్రజాశక్తి - జగ్గంపేట



నినాదాలు చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లకు రావలసిన డిఎ బకా యిలు వెంటనే చెల్లించాలని ఐక్య కార్యచరణ సమితి జగ్గంపేట యూనియన్ చైర్మన్ వివివి.కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తహ శీల్దార్ కార్యాలయం వద్ద జెఎసి ఆధ్వర్యంలో శనివారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యా యుల, పెన్షనర్లకు న్యాయబద్ధంగా రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులు దాచుకున్న జిపి, జడ్‌పి జిపిఎఫ్, 4వ తరగతి ఉద్యోగుల జిపిఎఫ్‌లు కూడా చెల్లించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. 2022 పిఆర్‌సి ప్రకారం ఉద్యోగస్తులకు రూ.7500 కోట్లను వెంటనే చెల్లించాలని ప్రభుత్వా నికి డిమాండ్ చేశారు. ప్రతీ నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగస్తుల సమస్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 20వ తేదీన జరగబోయే మహాధర్నా, 27వ తేదీన చలో విజయవాడను నిర్వహించడం ఖాయమన్నారు. ఆయా ఆందోళనా కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సిహెచ్.వెంకటేశ్వరరావు, పి.ప్రభాకర్, ఎం.సునీల్‌వర్మ, సిహెచ్.ప్రసన్నకుమార్, ఎ.చల్లా రావు, కె.రాజరత్నం, చంద్రమౌళి వెంకట శాస్త్రి, తోలేటి సూర్యనారాయణ, ఎం సూర్యనారాయణ, ఏం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - కోటనందూరు



మండలంలోని భీమవరపుకోట గ్రామానికి చెందిన ఉపాధి కూలీ పురే అప్పారావు( 65) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం ఉదయం ఉపాధి పనికి వెళ్లిన తోటి కూలీలతో పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్, తోటి కూలీలు స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం తుని ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అప్పారావు మృతి చెందాడు. ఉపాధి కూలీ గుండెపోటు కారణంగా మృతి చెందారని వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ జగడాల వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొత్తపల్లి మాణిక్యాలరావు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - రౌతులపూడి



బాధితుడిని పరామర్శిస్తున్న వరుపుల సత్యప్రభ

మండలంలోని బలరామపురం గ్రామానికి చెందిన చొప్పెల్ల విజయ్ కుమార్ కుమారుడు ఇటీవల ప్రమాదానికి చోటుచేసుకుని గాయాలు పాలు అయ్యాడు. ఈ సమాచారాన్ని తెలుసు కున్న ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను విజయ్ కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి పైలనాయుడు, నాయకులు వై.నాగేశ్వరరావు, వత్తర ప్రసాద్, వార్డు మాజీ మెంబర్ దడాల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిలో కార్యకర్తల భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సునీల్

రాష్ట్రభివృద్ధిలో ప్రతీ కార్యకర్త యొక్క భాగస్వామ్యం అవసరమని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి సునీల్ అన్నారు. శనివారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గానికి తగిన వ్యక్తిని సిఎం నియమించారని అన్నారు. మొదటి దశగా కాకినాడ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సునీల్ పర్యటించి పార్టీ శ్రేణులను పరిచయం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా తనను నియమించడం జరిగిందన్నారు. వైసిపి పార్టీలో చేరడం తనకు ఆనందంగా ఉంద న్నారు. ఇకపై జగన్ ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తానని అన్నారు. మరోసారి సిఎంగా జగన్‌ని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, ప్రముఖ సినీ దర్శకులు కురసాల కల్యాణ్‌కృష్ణ, జడ్‌పిటిసిలు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు, ఎంపిపిలు గోపిశెట్టి పద్మజ, పెంకే శ్రీలక్ష్మీ, వైస్ ఎంపిపిలు బందిలి విరీషా, గుత్తుల సత్తిబాబు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాంజీ, తదితరులు

## ప్రసాద్‌ను పరామర్శించిన రాంజీ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని ఎర్రంపాలెం గ్రామానికి చెందిన మద్దుకూరి అన్నవరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న వైసిపి నాయకుడు తోట రాంజీ ఆయన కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఎంపిపి చలగల దొరబాబు, చల్లా బాబ్జి, ఎంపిటిసి సభ్యురాలు మద్దుకూరి లక్ష్మి, ముత్యాల శ్రీను, గుణ్ణం వీరబ్బు, నిమ్మలపూడి శ్రీహరి ఉన్నారు.

## యోగాతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చునని యానం యోగ ప్రము ఖులు పివి.రామారావు అన్నారు. స్థానిక జడ్‌పి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సేవా భారతి ఆంధ్రప్రదేశ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో 15 పాఠశాల నుంచి 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని కోరంగి బాల భారతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరి చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల భారతి విద్యా సంస్థల ప్రతినిధి పితాని బాలవెంకటరమణ, చంద్ర శేఖర్, ఓం ప్రకాష్, పితాని శ్రీకృష్ణ, కరిమల స్వామి, యువరుద్ర, తారక రామపటేల్, వాతాడి శ్రీను, అద్దేపల్లి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




అందరికీ టిక్కెట్లు ఇవ్వడం కుదర్దయ్యా..
కావాలంటే..
రాజధాని ఫైల్స్ సినిమా టిక్కెట్స్ ఇస్తార్ట.. !!

## వాలంటీర్ల పాత్ర అత్యంత కీలకం

ప్రజాశక్తి - కాకినాడ



వాలంటరీలకు నగదు సేవా పురస్కారాలను అందజేస్తున్న ఎంఎల్ఎ, ఎంఎల్‌సి

ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక రాగిరెడ్డి కళాక్షేత్రంలో శనివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్ల సేవలు వెలకట్టలేని వన్నారు. ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యునిగా మమేకమై తెల్లవారకముందే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లను అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అత్యంత క్రియాశీలకంగా పని చేస్తున్నారని కొనియాడారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి మాట్లాడుతూ చిట్ట చివరి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను అందించడంలో వాలంటీర్ల సేవలు అమోఘమన్నారు. కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో సుమారు 1543 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాల ద్వారా సుమారు రూ.2.81 కోట్ల లబ్ధిని ప్రభుత్వం అందించిందని తెలిపారు. అనంతరం పురస్కారాలకు ఎంపికైన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, నగర పాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు కంపర బాబి, నల్లబిల్లి సుజాత, బొర్రా రమణ, పలక సూర్య కుమారి, ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇ మాధవి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల పరిరక్షణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - సామర్లకోట




ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

బాలికల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తోట గోపాల కృష్ణ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ జరిగింది. ప్రొటెక్షన్ ఆఫీసర్ జె. విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికలు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు తల్లీదండ్రులకు, నమ్మకస్తులకు తెలియచేయాలని అన్నారు. లేదంటే చైల్డ్‌లైన్ 1098కి, 100కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేస్తే వారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా వాటిని ప్రోత్సహించిన సహకరించిన లక్ష రూపాయలు జరిమానా 2 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎ.మంగాదేవి పాఠశాల హెచ్ఎం టి.శ్యామ్‌సుందర్, అంగన్‌వాడీ సిబ్బంది పి.సూర్యప్రభ, పి.సత్యశార్వాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.4.32 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒక్కరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.3,50,200, అన్నదాన విరాళాల ద్వారా రూ.76, 424, కేశఖండన ద్వారా రూ.5,560, తులాభారం ద్వారా రూ.400 ఆదాయం సమకూరిందని ఆలయ కార్య నిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసా దం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి సభ్యులు కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనా రాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు సేవలందించారన్నారు.

## నేరాలు ఘోరాలు


పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ,సామగ్రి

## దొంగ నోట్ల ముఠా అరెస్ట్

### పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

### రూ.75 వేల నకిలీ కరెన్సీ స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

దొంగనోట్లను ముద్రించి చలామణి చేస్తున్న ముఠాను రామచంద్రపురం పోలీసులు శనివారం పట్టుకున్నారు. పక్కా సమచారంతో దాడి చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.75వేల విలువ చేసే నకిలీ నోట్లోను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను డిఎస్‌పి బి.రామకృష్ణ మీడియాకు వివరించారు. వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మొగంటి గోపి, బోయి గోవిందరాజు, వాసంశెట్టి వీరభద్ర రఘురాం, బాడుగంటి వీర వెంకటరమణ నకిలీ నోట్లు ముద్రణ ప్రారంభించారని తెలిపారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న మరో ఇరువురు చల్లా నూకారెడ్డి, మీసాల అప్పల రాజు పరారీలో ఉన్నారని తెలిపారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని వివరించారు. నిందితుల వద్ద నకిలీ నగదుతో పాటు ప్రింటర్, పెన్ డ్రైవ్ ల్యాప్‌టాప్, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన సిఐ ధర్మరాజు, ఎస్ఐ సురేష్‌బాబులను ఎస్‌పి అభినందించారని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం


వరలక్ష్మి(ఫైల్)

మండలంలోని ద్రాక్షారామం బియ్యంపేటలో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బియ్యంపేటకు చెందిన దొంగల వరలక్ష్మి(30) కన్పించట్లేదని ఈనెల 14న భర్త దొంగల నరసింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు వివాహిత అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం ఒక బావిలో దుర్వాసన రవాడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బావిలో మృతదేహాన్ని బయటకు తీశారు మృతదేహం వరలక్ష్మిదిగా బంధువులు గుర్తించారు. మతురాలికి ఒక పాప ఉందని దీనిపై అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ సురేంద్ర తెలిపారు.

## విద్యుదాఘాతంతో యువకుని మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో విద్యుదాఘాతానికి గురై బ్రౌన్‌పేటకు చెందిన చెక్క ఆనంద్‌కుమార్(27) మృతి చెందాడు. ప్రయివేట్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న ఆనంద్‌కుమార్ విద్యుత్ స్తంభంపై పని చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. స్తంభం పైనుంచి కిందపడి మృతి చెందాడు. ఆనంద్‌కుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భిణిగా ఉంది. ప్రమాదం సమాచారంతో ట్రాన్స్‌కో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటకు చెందిన పోలీస్ ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. శనివారం విధి నిర్వహణలో భాగంగా మోటారు సైకిల్‌పై వెళుతున్న రాజ్‌కుమార్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడకు తరలించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని నందిగూడెంలో శనివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసున్నట్టు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. అతని నుంచి ఆరు బీరు బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తలిలపారు. అనుమతులు లేకుండా మద్యం అమ్మకాల జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

అద్దెకు వచ్చి చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని కడియం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సిఐ బి.తులసీధర్ కడియం పోలీస్ స్టేషన్లో ఈ వివరాలను వెల్లడించారు. పెరవలి మండలం ఖండవల్లికి చెందిన పల్లెపు విజయకుమార్ కడియం మండలం వేమగిరిలో దొడ్డా ఉమాపార్వతి బంధువుల ఇంటిలో 3 నెలలు క్రితం అద్దెకు దిగాడు. ఉమా పార్వతి ఇంట్లోని సుమారు రూ.2లక్షల విలువైన బంగారు నగలను అపహరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజమహేంద్రవరం నల్లమందు సందులో విజయ్‌కుమార్‌ను కడియం ఎస్ఐ బి.నాగదుర్గాప్రసాద్, కానిస్టేబుల్స్ శివ, రవి, కుమార్ అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడు తరచూ ఊర్లు మారుతూ ఇంటి యజమానులు, చుట్టు పక్కల వారితో స్నేహం చేస్తూ, నమ్మకంగా ఉండి వారి ఇళ్లలో దొంగతనాలు చేస్తూ ఉంటాడని తెలిపారు. ఇతడిపై పలుప్రాంతాల్లో చోరీ కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుని రాజమహేంద్రవరం కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్టు వెల్లడించారు.

# గ్రామీణ బంద్‌తో హెచ్చరిక

## ఐక్యత చాటిన కర్షకులు, కార్మికులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలతో కార్మికులు, కర్షకులు కేంద్రానికి హెచ్చరికలు చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపు నేపథ్యంలో ఈ నెల 16న నిర్వహించిన గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్మికులు, కర్షకుల ఐక్యతను మరోమారు చాటిచెప్పారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీలలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల జపం పట్టింది. ప్రోత్సాహకాల పేరుతో వారికి పెద్దఎత్తున రాయితీలు కల్పించింది. దేశంలో అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి పొందుతున్న వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అటకెక్కించింది. కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతాంగం అప్పుల ఊబిలో కూరకుపోయింది. గత సమ్మె కాలంలో ఇచ్చిని హామీలను సైతం పూర్తిగా వదిలేయడంతో కర్షకులు దేశవ్యాప్త బంద్‌లో పాల్గొని తమ వ్యతిరేకతను వెల్లబుచ్చారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టడంతో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువవుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల లక్షలాది పరిశ్రమలు మూతబడ్డాయి. కోట్లాది మంది కార్మికులు వీధిన పడ్డారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు వివిధ ప్రజా సంఘాలు సైతం మద్దతు తెలిపి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాయి. స్కీమ్ వర్కర్లు సైతం బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపారు.

### అందరి చూపూ ఎన్నికల వైపే

సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక వైపు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఇప్పటికే పొత్తులు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపుగా పూర్తి చేశాయి. అధికార పార్టీ అభ్యర్థులను సైతం ప్రకటించగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన కూటమి త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయని ఆయా పార్టీల ముఖ్యనాయకులు చెబుతున్నారు. మరోవైపు అధికార యంత్రాంగమూ పూర్తిగా సంసిద్ధమవుతోంది. ఇప్పటికే ఓటర్ల జాబితా దాదాపుగా ఖరారు చేసిన విషయం విదితమే. అయితే ఇప్పటికీ దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండటంతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కొత్త ఓట్లను చేర్చే ప్రక్రియ కొనసాగుతోంది. ఇంకో ఎన్నికల సిబ్బంది జాబితా తయారు చేయాలని ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేయటంతో అధికారులు ఆ దిశగా అడుగులు ప్రారంభించారు. ఈ కసరత్తు పూర్తయిన వెంటనే రోజుల వ్యవధిలోనే ఎన్నికల నగరా మోగే అవకాశం కనిపిస్తోంది.

### పరీక్షల సీజన్

విద్యార్థుల్లో పరీక్షల ఫియర్ మొదలైంది. మార్చిలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. మరో వైపు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాలు సైతం ఇవ్వకుండా విద్యా సంవత్సరం పూర్తి చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. గత పరిస్థితుల నుంచి పాఠాలను తీసుకుని ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




### స్ఫూర్తి నింపిన బాలోత్సవం

తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో నిర్వహించిన బాలోత్సవం బాలలకు స్ఫూర్తినిచ్చింది. ఈ కార్యక్రమంలో సుమారు 165 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. 32 అంశాలో జరిగిన ఈ పోటీలలో 6 వేల మంది విద్యార్థులు భాగస్వాములయ్యారు. మరో 5 వేల మంది ప్రేక్షకులు రావడంతో శ్రీ కందుకూరి విద్యా సంస్థల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ముగింపు సభకు జిల్లా ప్రముఖులు హాజరై ఈ ఒరవడి రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని ఆకాంక్షన వెలిబుచ్చారు. తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారుల ప్రతిభా పాఠవాలను కీర్తించారు. బహుమతులు అందజేశారు.

## 'రాజధాని ఫైల్స్'తో జగన్ వెన్నులో వణుకు

ప్రజాశక్తి - కాకినాడ


రాజధాని ఫైల్స్ సినిమా వీక్షిస్తున్న కొండబాబు

రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ వెన్నులో వణుకు పుడుతోందని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. రాజధాని ఫైల్స్ సినిమాను వనమాడి కొండబాబు టిడిపి శ్రేణులతో శనివారం నిర్వహించిన స్పెషల్ షోలను తిలకించారు. ఈ సందర్భంగా కొండ బాబు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిపై జగన్ చేసిన అరాచకాలపై తీసిన రాజధాని ఫైల్స్‌తో తాడేపల్లి పేలస్‌కు బీటలు ఏర్పడాయిని, అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్‌కి వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవరూపంగా నిలిచిన రాజధాని ఫైల్స్ సినిమా నిలిచిందని వనమాడి అన్నారు. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని ఛిద్రం చేసిన జగన్ మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసాడన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, తాజుద్దీన్, రహీమ్, ఆన్సర్, తుమ్మల సునీత రమేష్, దండిప్రోలు నాగబాబు, మీసాల సునీత, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైసిపి యూత్ విభాగం కార్యదర్శిగా బుద్ధ

ప్రజాశక్తి - ఏలేశ్వరం



వైసిపి యువ జన విభాగం జిల్లా కార్యదర్శిగా ఎర్రవరం గ్రామానికి చెంది న బుద్ధ గణేష్ నియమి తులయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో పార్టీ నాయకత్వం కార్యదర్శిగా నియమిండం పట్ల ఆనందంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవిని వచ్చేందుకు కృషి చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు, ఎంఎల్‌సి అనంత బాబు, పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి సునీల్, మండల వైసిపి నాయకులు బదిరెడ్డి గోవింద్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమంపై ఉక్కుపాదం తగదు

ప్రజాశక్తి - కాకినాడ


జిల్లా అధ్యక్షులు బాషాకు నోటీసులు ఇస్తున్న పోలీసు

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తలపెట్టిన ఓట్ ఫర్ ఒపిఎస్. సభపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం తగదని జిల్లా సిపిఎస్ సంఘం అధ్యక్ష, కార్య దర్శులు భాషా, వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడ సభకు తరలివెళ్లేందుకు సిద్ధమైన తమను పోలీసులు గృహ నిర్బంధం చేశారని శనివారం వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో తలపెట్టిన సభను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం శత విధాలా ప్రయత్నం చేసిందన్నారు. ఉద్యోగులకు పోలీసుల ద్వారా నోటీసులు పంపి వారిని భయబ్రాంతులకు గురిచేసి నాయకులను గృహ నిర్బంధాలు చేసి బలవంతంగా సభను వాయిదా వేసుకునేలా చేసిందన్నారు. తమతోపాటు, అనేకమంది ఉద్యోగులను పోలీసు స్టేషన్లలో నిర్బంధించి విజయవాడ వెళ్లకుండా ప్రభుత్వం అడ్డుకుందని అన్నారు. జిల్లాలో రాష్ట్ర నాయకులు రవికుమార్, అలిమ్, గుబ్బల శ్రీనివాస్‌లతోపాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నేతల నూకరాజు, కాంద్రేగుల శ్రీనివాస్, రామకృష్ణ రెడ్డి, ఎస్.పెద్దిరాజు, ఎస్.శ్రీరాములు, పివిఎస్ఎన్.రెడ్డి తదితర నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లో నిర్బంధించిందన్నారు. తమ ఉద్యమాన్ని తాత్కాలికంగా ఆపగలరేమో గానీ ఉద్యమ స్ఫూర్తిని చంపలేరన్నారు. కనీసం ఉద్యోగులు శాంతియుతంగా ఒక సభను పెట్టుకునే అవకాశం కూడా లేకుండా చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. నిర్బంధాలు కొనసాగితే రాబోయే రోజుల్లో దాని ఫలితాలను అనుభవించక తప్పదని వారు హెచ్చరించారు.

## కొనసాగిన శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ



జిజిహెచ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్(సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన శనివారం నాటికి 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కృష్ణవేణి, జనార్ధన్ మాట్లాడుతూ గత 15 రోజులకుపైగా ఆందోళన చేస్తున్నామన్నారు. పేద రోగులు, పిల్లలు, గర్భిణీలు ఇబ్బంది పడరాదని విధులకు ఆటంకం లేకుండా మా డిమాండ్స్ అధికారులు, కాంట్రాక్టర్స్ దృష్టి కి తెచ్చామన్నారు. అయినా కాంట్రాక్టర్లను ఒప్పించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలం అయ్యిందన్నారు. మార్చి ఒకటి నుంచి అత్యవసర విభాగాల మినహాయించి సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు. ఇందుకు అధికార యంత్రాంగమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు సిహెచ్.విజయ్‌కుమార్, జె. శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, ఎం.రవి, చంద్రకళ, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి నీటి ఎద్దడి సమస్య

ప్రజాశక్తి - సామర్లకోట


నీటి ఎద్దడిపై ఆరా తీస్తున్న వ్యవసాయ శాఖ బృందం

మండలంలోని పలు గ్రామాల్లో నెలకున్న సాగునీటి ఎద్దడి సమస్యను కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని జిల్లా వ్యవసాయ అధికారి డివిఎస్.హరి తెలిపారు. శనివారం మండలంలోని వికె.రాయపురంలో రైతుల ఆందోళన నేపథ్యంలోకలెక్టర్ ఆదేశాల మేరకు హుటాహుటీన వికె.రాయపురం, మాధవపట్నం, మామిళ్ళదొడ్డి ప్రాంతాల్లో నీటి ఎద్దడి పొలాలను మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఇకవైపి త్వరితంగా పూర్తి చేయాలని, అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని, త్వరితంగా ఇండెంట్లు పెట్టాలని ఆర్‌బికె సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఇఒ సతీష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం



సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధికి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో గుర్రాల చందు స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన పెద్దాపురం నియోజక వర్గ స్థాయి క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అట్టడుగు, పేద, బలహీన, మైనారిటీ వర్గాల అభ్యున్నత కోసం, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్ రాజ్, క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యుడు నందూరి కళ్యాణ్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయిప్రసాద్, ఉబా జాన్ మోసెస్‌పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ వై.లక్ష్మి శనివారం తెలిపారు. తూరంగి-3 ఎస్‌సి, రమణయ్యపేట-3 ఒసి జనరల్ కేటగిరీలకు కేటాయించారన్నారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థినులు స్థానిక వార్డుకు చెందిన వివాహిత మహిళై ఉండాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 2023 జులై 1 నాటికి 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖా స్తులను 22వ తేదీ 5 గంటలలోపు అందించాలన్నారు. సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు.

## రుద్రాభిషేకానికి చంద్రబాబుకు ఆహ్వానం

ప్రజాశక్తి - జగ్గంపేట

ఈ నెల 26 నుంచి మార్చి 7 వరకు మండలంలోని ఇర్రిపాక గ్రామంలో జరిగే కోటి పార్థివ లింగ రుద్రాభిషేకం కారక్రమానికి మాజీ సిఎం చంద్రబాబు నాయుడుకి ఆహ్వానం పలికారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ శనివారం అమరావతిలో చంద్రబాబుని కలిసి ఆహ్వానపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తమ స్వగ్రామం ఇర్రిపాకలో నిర్వహించే కోటి పార్థివలింగాలతో కోటి పార్థివలింగ రుద్రాభిషేకం కార్యక్రమానికి చంద్రబాబుని ఆహ్వాన పత్రం అందించి 11 రోజుల్లో ఏదో ఒక రోజు రావాలని కోరడం జరిగిందని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లరేవు

లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మర్షన్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకంలో భాగంగా పలువురు పేదలకు ఉచితంగా భోజన క్యారేజీలు అందించారు. లైన్స్ క్లబ్ ద్వారా ఈ పథకం ప్రారంభమై 413 రోజులు అయిందని జడ్‌సి బిళ్ళకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం అన్నదాత కొత్త రాజకుమార్, రత్నకుమారి దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ అనూష, నారాయణమూర్తిలను అభినందించారు.

## జె. కొత్తూరులో ఇంటింటికీ టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట


వృద్ధిరాలితో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

మండలంలోని జె. కొత్తూరు గ్రామంలో శనివారం ఇంటింటికి టిడిపి ప్రచారం నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ తన తండ్రి జ్యోతుల నెహ్రూ తరపున ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, ప్రజలు టిడిపిని ఆదరిస్తున్నారన్నారు. గత వారం రోజులుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రామ్మూర్తి, ఉప సర్పంచ్ సైనం శ్రీను, అడపా తాతాజీ, కందుల విజయ్, కోర్పు సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకారం అవసరం

ప్రజాశక్తి - జగ్గంపేట

రాబోయే ఎన్నికల నిర్వాహణలో అందరి సహకారం అవసరమని జగ్గంపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీ నేతలు, ఎన్నికల సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. రాజకీయ పార్టీ నేతల సూచనలు సలహాలు తీసుకున్నారు. ఎన్నికల సిబ్బంది విధి నిర్వహణలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆయన వివరించారు. ఈ సమావేశం లో వైసిపి నాయకులు ఒమ్మి రఘురాం, టిడిపి నేత బుర్రి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో పుణ్యక్షేత్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాపాక ప్రసాద్ (36)కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో ఏడాది కాలంగా భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. పలుమార్లు ప్రసాద్ అత్తవారింటికి వెళ్లి కాపురానికి రావాలని భార్యను కోరాడు. ఆమె రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. పంటపొలాల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు గుర్తించి వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## బ్యాంకు ఖాతాలో డబ్బులు కాజేశారంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు కాజేసారని వంగలపూడికి చెందిన తిగిరిపల్లి మార్తమ్మ శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భర్త మరణంతో మార్తమ్మ వంగలపూడిలో ఒంటరిగా నివసిస్తోంది. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం కోసం ప్రభుత్వ సచివాలయం చుట్టూ ఏడాదికాలంగా తిరుగుతోంది. ఈ క్రమంలో నాలుగు రోజుల సర్పంచ్ తనకు ఆర్థిక సాయం వచ్చిందని, బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసినట్టు చెప్పారన్నారు. దీంతో బ్యాంకులో వాకబు చేయగా డబ్బులు జమ అయ్యాయని, గతేడాది జూన్ 24 నుంచి ఆగస్టు 1వ తేదీల మధ్య సుమారు రూ.1.80 వేలను ఎటిఎం ద్వారా డ్రా చేసినట్టు చెప్పారన్నారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.